సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శుక్రవారం, జూలై 26, 2024
డిజిటల్



# తెలంగాణ బడ్జెట్
# రూ.2,91,159 కోట్లు

అసెంబ్లీలో తెలంగాణ బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : జిల్లా వైద్య అధికారిగా ముదలి వసంతరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వసంతరావు వరంగల్ వైద్య కళాశాలలో 1986లో ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్నారు. 1998లో గవర్నమెంట్ సర్వీసెస్ జాయిన్ అయ్యారు. వివిధ హోదాల్లో పని చేసిన ఆయన రెండు సంవత్సరాలు పెద్దపల్లిలో బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల ఇంచార్జ్ జిల్లా వైద్య అధికారిగా నియామకం అయ్యారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ను మర్యాద పూర్వకంగా కలిశారు.



## జిల్లా వైద్య అధికారిగా వసంతరావు

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్:99854 44342



## శిథిలావస్థలో ఉన్న భవనాలను ఖాళీ చేయాలి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** వర్షాకాలం కారణంగా కోరుట్ల పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలని లేదా మరమ్మత్తులు చేపట్టాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ జగిత్యాల ఆదేశానుసారం ప్రజల భద్రత దృశ్య ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీ నుండి శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలని లేదా కూల్చి వేసుకోవాలని నోటీసులు జారీ చేయనైనది. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.



## బీజేపీ కార్యకర్తల సమావేశం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** మెటుపల్లి బిజెపి పట్టణ కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రఘు నాయకత్వంలో బీజేపీ జెండా ఎగురవేయడం జరిగింది. మరియు కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు మరియు సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మగ్రిపోచయ్య, ఎలేటి నరేందర్ రెడ్డి, బొడ్ల రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్షాలకు దెబ్బతిన్న ఇంటిని పరిశీలించిన ఎంపీడీవో

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల పరిధిలోని జల్లాపల్లి, కారేగాం,హెగ్డోలి,కొల్లూర్ గ్రామాలను ఎంపీడీవో తెలిపిన వివరాల ప్రకారం గ్రామాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇండ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయని తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. మండలంలోని 4 పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్ల నివేదికను ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించామని తెలిపారు. పడిపోయిన ఇండ్లలో ఉన్న కుటుంబ సభ్యులకు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఎంపిడిఓ కేఆర్. మనోహర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.





# 28 నుంచి మహా చండీయాగం



### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కి ఆహ్వానం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఈ నెల 28 వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న మహా చండీయాగంలో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయం సిరిసిల్ల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సిరిసిల్లలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నివారణ కోసం యాగం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ గాజుల బాలయ్య, మోర రవి, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, పద్మశాలి కళ్యాణ భవనం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు దార్నం అరుణ లక్ష్మీనారాయణ, పద్మశాలి కుల బాంధవులు కుల బాంధవులు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, గాజుల నారాయణ, ఏనుగుల ఎల్లయ్య, సామల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేయాలి

### కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకొని పని చేయడం అనుకునేలా కాకుండా ప్రభుత్వ ఉద్యోగికి ప్రజల పట్ల సేవా దృక్పథం ఉండాలని అన్నారు కూసుమంచి ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆత్మీయ వీడుకోలు సభ నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తూ 13 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సూపర్డెంట్ టైపిస్ట్, విఆర్ఏ లు లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ , ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ,ఎంపీఓ రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎక్కడ పని చేసినా సేవా దృక్పథంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మనం పని చేసే ప్రాంతాన్ని సొంత ప్రాంతంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.





## వర్షాలతో పడిపోయిన ఇండ్లను పరిశీలించిన తహసీల్దార్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండల కేంద్రంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో పలు గ్రామాలలో నివాసపు ఇండ్లు పడిపోవడం జరిగింది. ఎత్తోండ, కోటగిరి, కొత్తపల్లి, గ్రామాలలోని పడిపోయిన ఇండ్లను తహసీల్దార్ సునీత. పరిశీలించారు. 8మంది ఇండ్ల నివేదిక ఉన్నత అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. తహశీల్దార్ కుటుంబ యజమానులతో మాట్లాడుతూ... సురక్షితంగా ఉన్న ఇండ్లలోకి వెళ్లాలని సూచించారు. ఇండ్లు పడిపోయిన కుటుంబ సభ్యులకు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ.సయ్యద్, కార్యదర్శులు ఉమాకాంత్, జిపి సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**తెలంగాణ ప్రభ (తంగళ్ళపల్లి) :** విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మరియు సీనియర్ జడ్జ్ రాధిక జస్వాల్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ సంయుక్త అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం బద్దెనపల్లి గురుకుల రెసిడెన్షియల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.


ఈ సందర్భంగా సీనియర్ జడ్జ్ రాధిక జస్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తు ప్రణాళిక సూచనలు, హెల్ప్ లైన్ నెంబర్లు తెలపడం జరిగింది. కౌమార దశలో వస్తున్నటువంటి మార్పులని అర్థం చేసుకుంటూ వాటికనుగుణంగా వాళ్ళ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలికల మీద అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు వంటివి జరిగినప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని, 1098 టోల్ ఫ్రీ నెంబర్స్ ని సంప్రదిస్తే సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడంతోపాటు తగిన సహాయాన్ని వెంటనే అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ మల్లాసి సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్నటువంటి సేవలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పద్మ , డీఎస్ఎస్ఏ, డిహబ్, సఖి ,బాల రక్ష భవన్ సిబ్బంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేరుగా వరి వెదజల్లే పద్ధతిని అవలంబించాలి

**ఏవో రామడుగు వాణి**

**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** మండలంలోని జక్కేపల్లి గ్రామంలోని రామిని అనంతరామయ్య అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఇంకా నార్లు పోసుకొని రైతులు ఎవరైనా ఉంటే నేరుగా విత్తే పద్దతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో నేరుగా వెదజల్లిన వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు

**పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఏసి కొని గుట్ట 23వ వార్డులో ఆషాడ మాసం బోనాల సందర్భంగా అమ్మవారికి ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలకు లోటు లేకుండా కోరుట్ల నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని, అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవీ ప్రభాకర్, ఎంభేరి నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి
# స్థలం కేటాయించాలి

**జిల్లా కలెక్టర్ ను కోరిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కాంగ్రెస్ పార్టీజిల్లా (డీసీసీ)కార్యాలయ నిర్మాణం కోసం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో స్థలం కేటాయించాల్సిందిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కోరారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ గా నూతనంగా వచ్చిన సత్య ప్రసాద్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు.

దీంతోపాటు కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉండి పేరుకుపోయిన సమస్యల గురించి వాటి పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తో విపులంగా చర్చించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించాల్సిందిగా అప్పటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా, ఆ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం స్థలం కేటాయించిందని కానీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించలేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సిరిపురం సత్తయ్య తదితరులు ఉన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో ప్రజారంజక బడ్జెట్

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొర్ర రమేష్ నాయక్**



**తెలంగాణ ప్రభ (కూసుమంచి) :** ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర. రమేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని, ప్రజా సంక్షేమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఆర్థికశాఖ, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రివర్గానికి ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.



## కుక్కల స్వైర విహారం

**గ్రామాలలో వీధి కుక్కల బీభత్సం**

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలం లోని పలు గ్రామాలలో వీధి కుక్కల బీభత్సం గ్రామాలలో వీధి కుక్కలను చూసి భయాందోళనకు పిల్లల తల్లిదండ్రులు గురి అవుతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి ఈ వీధి కుక్కల భారి నుండి తమ పిల్లలను కాపాడే విధంగా చూడాలని పలువురు కోరుచున్నారు.



## కాంగ్రెస్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**బీజేపీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతిపత్రం**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ భూములు పరిరక్షించాలని కోరుతూ బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. కుమ్మరి కుంట, లక్ష్మణ కుంట, చిలుక చెరువు, తాళ్ళ చెరువు కబ్జాలకు గురి కాకుండా వాటి హద్దులు నిర్మించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డిఓ, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పార్లమెంట్ కో కన్వీనర్ నీలి గాయత్రి, మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు మడవేని స్వప్న, మహిళ నాయకులు చెట్టిపెల్లి మమత, గడ్డం సంధ్య, చిట్యాల లత, అధికార ప్రతినిధిలు పీసరి నర్సయ్య, తిరుమల వాసు, కస్తూరి లక్ష్మి నారాయణ, సుధవేణి మహేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, కౌన్సిలర్ పెండెం గణేష్, ప్రధాన కార్యదర్శిలు ఇట్యాల నవీన్, చెట్లపెల్లి సాగర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీలకు అభయ హస్తం బడ్జెట్

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** తెలంగాణలో రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమాత్రి మల్లు భట్టీ విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేల ఆరు గ్యారంటీ లకు అభయ హస్తం తెలంగాణ బడ్జెట్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్...అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి, ఉపయోగపడే విధంగా పూర్తి సమతుల్యతతో ఉన్నదన్నారు.

# తెలంగాణ బడ్జెట్ రూ.2,91,159 కోట్లు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్:** 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర బడ్జెట్ ను రూ. 2,91,159 కోట్లతో గురువారం తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ అనే దాశరథి కవితతో' భట్టి బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత ఆశించిన స్థాయి అభివృద్ధి జరుగలేదన్నారు. అప్పులు మాత్రం పది రెట్లు పెరిగాయన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం సన్నగిల్లిందని చెప్పారు. అస్తవ్యస్త



పాలన సాగడంతో అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా మారిందన్నారు. గత ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలు ఎక్కడా నెరవేర్చలేదన్నారు. ఆర్థిక క్రమ శిక్షణ పాటించలేదని విమర్శించారు జీతాలు, పింఛన్ల చెల్లింపులకు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు బంగారు తెలంగాణ అంటూ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారంటూ మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా అభివృద్ధిని ఆపలేదని భట్టి విక్రమార్క అన్నారు. డిసెంబర్ నుంచి వివిధ పథకాల అమలు కోసం రూ.34,579 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రతి నెల 1వ తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నామన్నారు. గతంలో పేపర్ లీకులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచామని భట్టి వెల్లడించారు.

- అసెంబ్లీలో తెలంగాణ బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క
- గత ప్రభుత్వంలో అప్పులే పెరిగాయి
- సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా అభివృద్ధిని ఆపలేదు



| మొత్తం బడ్జెట్ | రూ.2,91,159 కోట్లు |
|---|---|
| రెవెన్యూ వ్యయం | రూ. 2,20,945 కోట్లు |
| మూలధన వ్యయం | రూ.33,487 కోట్లు |
| వ్యవసాయం | రూ.72,659 కోట్లు |
| ఎస్సీ సంక్షేమం | రూ.33,124 కోట్లు |
| వైద్య ఆరోగ్యం | రూ.11,468 కోట్లు |
| బీసీ సంక్షేమం | రూ.9200 కోట్లు |
| ట్రాన్స్‌కో, డిస్కంలు | రూ.16,410 కోట్లు |
| అడవులు, పర్యావరణం | రూ.1064 కోట్లు |
| ఎస్టీ సంక్షేమం | రూ.17056 కోట్లు |
| మైనార్టీ సంక్షేమం | రూ.3003 కోట్లు |
| స్త్రీ, శిశు సంక్షేమం | రూ.2736 కోట్లు |
| హార్టికల్చర్ | రూ.737 కోట్లు |
| రోడ్లు, భవనాలు | రూ.5,790 కోట్లు |
| హోమ్ శాఖ | రూ.9,564 కోట్లు |
| పశుసంవర్ధక శాఖ | రూ.1,980 కోట్లు |
| విద్యాశాఖ | రూ. 21,292 కోట్లు |
| నీటి పారుదల శాఖ | రూ.22,301 కోట్లు |
| ప్రజాపంపిణీకి | రూ.3,836 కోట్లు |
| గృహజ్యోతికి | రూ.2,418 కోట్లు |
| పరిశ్రమల శాఖ | రూ.2,762 కోట్లు |
| ఐటీ శాఖకు | రూ.774 కోట్లు |
| గ్యాస్ సిలిండర్ | రూ.723 కోట్లు |
| బీసీ సంక్షేమానికి | రూ.9,200 కోట్లు |
| రీజినల్ రింగ్‌రోడ్‌కు | రూ.1525 కోట్లు |
| మెట్రో వాటర్ వర్క్స్ | రూ.3385 కోట్లు |
| హైడ్రాకు | రూ.200 కోట్లు |
| ఔటర్ రింగ్ రోడ్డు | రూ.200 కోట్లు |
| జీహెచ్‌ఎంసీ పరిధిలో మౌలిక వసతులకు | రూ.3,065 కోట్లు |
| హెచ్‌ఎండీఏ పరిధిలో మౌలిక వసతులకు | రూ.500 కోట్లు |
| ఎయిర్‌పోర్టు వరకు మెట్రో విస్తరణకు | రూ.100 కోట్లు |
| హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ | రూ.500 కోట్లు |
| మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్టు సిస్టంకు | రూ.50 కోట్లు |
| మూసీ రివర్ ఫ్రంట్ | రూ.1,500 కోట్లు |
| హైదరాబాద్ నగరాభివృద్ధికి | రూ.10వేల కోట్లు |
| ఇందిరా మహిళా శక్తి | రూ.50.41 కోట్లు |

# బోల్డ్ సీన్స్ అలానే చేశా : అంజలి



తెలుగు అమ్మాయి అంజలి ప్రధాన పాత్రలో నటించిన బహిష్కరణ వెబ్ సిరీస్ ఓటీటీ సంస్థ జీ 5లో జూలై 19 నుంచి స్ట్రీమింగ్ అవుతోన్న సంగతి తెలిసిందే. రా అండ్ రస్టిక్ డ్రామాకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా చాలా మంచి స్పందన వస్తున్న విషయం కూడా ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సిరీస్‌లో ఎమోషనల్ సన్నివేశాలు, అంజలి సహా ఇతర నటీనటులు హావ భావాలను అందరూ ప్రశంసిస్తున్నారు. అంజలి విషయానికి వస్తే, ఇందులో ఆమె పుష్ప అనే వేశ్య పాత్రలో నటించి ఆ పాత్రతో ఆమె నటనతో అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక తాజాగా పుష్ప పాత్రకు వస్తోన్న రెస్పాన్స్‌పై అంజలి స్పందించింది.. 'బహిష్కరణ' సిరీస్‌లో పుష్ప పాత్రకు చాలా మంచి స్పందన వస్తుందన్న ఆమె రా అండ్ రస్టిక్ రోల్‌లో నటించటాన్ని ఎంజాయ్ చేశానని చెప్పుకొచ్చింది. ఎందుకంటే పుష్ప పాత్రలో చాలా డెప్త్ ఉందన్న ఆమె పాత్రలో భావోద్వేగాలను చాలా శక్తివంతంగా చూపించారన్నారు. రస్టిక్ డ్రామాగా రూపొందిన 'బహిష్కరణ' అందులోని పుష్ప పాత్రలోని భావోద్వేగాలు ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యాయి అని ఆమె అన్నారు. పాత్రకు తగ్గట్లు కొన్ని బోల్డ్ సీన్స్‌లో అంజలి నటించగా వాటి గురించి ఆమె మాట్లాడుతూ ప్రారంభంలో బోల్డ్ సీన్స్‌లో నటించటం కాస్త ఇబ్బందిగా అనిపించింది కానీ రాను రాను అలాంటి పాత్రలు చేయటం నాకు చాలెంజింగ్‌గా అనిపించింది. బోల్డ్ సీన్‌లో నటించిన తర్వాత ఓసారైతే చాలా ఎమోషనల్ అయ్యాను. అందుకు కారణం, అలాంటి సన్నివేశంలో తొలిసారి నేను నటించటమే కారణం. బోల్డ్ సన్నివేశంలో నటించటానికి ముందుగా నేను రెడీ కాలేదు అయినా చాలెంజింగ్‌గా తీసుకుని నటించాను" అంటూ బోల్డ్ సీన్స్ సమయంలో తన మానసిక పరిస్థితిని తెలియజేసింది అంజలి. "పుష్ప పాత్రలో బోల్డ్‌గా నటించటం కొత్తే అయినా నేను చేస్తున్న పాత్రపై,దాన్నెలా చేయాలనే దానిపై నాకు అవగాహన ఉంది. అందువల్లే ఆ పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కిందన్నారు. నేను ఆ బోల్డ్ సీన్స్‌లో నటించేటప్పుడు సెట్స్‌లో చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు, దర్శకుడు ఆ విషయంలో జాగ్రత్త తీసుకున్నారు. అందువల్ల నేను కంఫర్ట్‌గా నటించగలిగానన్నారు. బహిష్కరణ విడుదలైన మూడు రోజుల్లోనే 35 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను రాబట్టుకుంది. ముఖేష్ ప్రజాపతి దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను ప్రశాంతి మలిశెట్టి నిర్మించారు. ఈ ఆరు ఎపిసోడ్స్ ఉన్న ఈ సిరీస్ ఇప్పుడు జీ 5లో స్ట్రీమింగ్ అవుతోంది.